

# సాహితీమూర్తుల సహవాసం – నరిశెట్టి ఇన్నయ్య



శ్రీ నరిశెట్టి ఇన్నయ్యగారు ప్రముఖ పాత్రికేయులు, రచయిత, మానవతావాది, హేతువాది. ఎంతోమంది సాహితీమూర్తులతో ఆయనకి సన్నిహిత పరిచయాలున్నాయి. ఒక్కో సాహితీమూర్తితో తన స్నేహ పరిమళాలని నెలకొకటిగా ఈ శీర్షికలో కౌముది పాఠకులతో పంచుకుంటున్నారు.

## నేను రాసిన పత్రికలు - నాకు తెలిసిన ఎడిటర్స్

## ఆంధ్రజ్యోతి

## ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

**11**



ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

విజయవాడ, మార్చి 27, 1970 శుక్రవారం



విజయవాడ నుండి 1958లో ప్రారంభమైన `ఆంధ్రజ్యోతి` దినపత్రిక, "మీరు మెచ్చిన మీకు నచ్చిన సంపాదకుడు నార్ల వెంకటేశ్వరరావుతో వెలువడుతున్న పత్రిక" అంటూ ప్రకటించుకొని జనంలోకి ప్రవేశించింది. అంతవరకు 17 సంవత్సరాలపాటు మదరాసులో `ఆంధ్రప్రభ`కు ఎడిటర్ గా ఉన్న నార్ల వెంకటేశ్వరరావు విజయవాడకు వెళ్ళాడు. పత్రిక కొత్త ఫక్కీతో బాగా జనాన్ని ఆకట్టుకున్నది. అప్పటికే


ANDHRA JYOTI, VIJAYAWADA.

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

ప్రారంభోత్సవ సంచిక

సంపుటి 1 :: సంచిక 1 విజయవాడ, జులై 2, 1960 శనివారం 32 పేజీలు :: 25 నయాపైసలు

ఆంధ్రజాతి అనుదిన సేవకు "ఆంధ్రజ్యోతి" ఆవిర్భావం

తాత్కాలిక రాష్ట్రపతి, ప్రధాని నెహ్రూ సమేతంగా దేశనాయకులందరి ఆశీస్సులు

ఆంధ్ర ముఖ్యమంత్రి దీవెన

ప్రధాన న్యాయమూర్తి పి. చంద్రారెడ్డిగారి శుభాకాంక్షలు

ప్రధాని నెహ్రూ

డాక్టర్ రాధాకృష్ణన్

జ్యోతిర్గీతి

The Nation's Own nourishment

నార్ల సంపాదకీయాలకు ఉన్న పేరు ప్రఖ్యాతులు ఇందుకు దోహదం చేసింది కూడా. ఆ తరువాత పదేళ్ళకు నార్ల హైదరాబాదుకు తరలి స్థిరపడ్డారు. సంపాదకీయాలు రాసి టెలీ ప్రింటరు ద్వారా విజయవాడ పంపేవారు.

1975లో నేను న్యూ ఎం.ఎల్.ఎ. క్వార్టర్సులో ఉంటూ ఉండేవాడిని. అప్పటికి నార్ల వెంకటేశ్వరరావుతో ఒకటి రెండేళ్ళ ముందే నాకు పరిచయం అయింది. బంజారాహిల్స్ లో ఉంటున్న ఆయనింటికి వెళ్ళడం కొన్ని పర్యాయాలు చేశాను. వివిధ చిన్న పెద్ద పత్రికలలో రాశానే తప్ప లోగడ `ఆంధ్ర జ్యోతి`లో నేను రాయలేదు. ఒకనాడు నార్ల నన్ను ఇంటికి పిలిచి `ఆంధ్రజ్యోతి` హైదరాబాదు బ్యూరోలో ప్రత్యేక విలేఖరిగా చేరమని అడిగారు. నాకు ఆశ్చర్యం వేసింది. అంగీకరించి చేరాను. విజయవాడ వెళ్ళి నండూరి రామ్మోహనరావును కలిసి మిగతా సిబ్బందిని పరిచయం చేసుకోమన్నారు. అలాగే వెళ్ళి ఆ కార్యక్రమం పూర్తి చేశాను. అక్కడ ఉపేంద్ర, ఐ.వెంకటరావు, పురాణం సుబ్రహ్మణ్యశర్మ, అడుసుమల్లి పూర్ణచంద్రరావు కలిశాను.

హైదరాబాదు బ్యూరోలో జి. రామారావు రిటైర్ అయి ఆ స్థానంలోకి రామకృష్ణ వచ్చారు. నేను బ్యూరోలో చేరేనాటికి

దామోదర స్వామి ఉదయవర్లు, రామానాయుడు ఉన్నారు. కొన్ని నెలల తరువాత రామకృష్ణను ఢిల్లీకి మార్చి, ఆయన స్థానంలో ఐ. వెంకటరావును నియమించారు. తరువాత నేను బ్యూరో ఛీఫ్ గా పనిచేశాను. ఆంధ్రజ్యోతి కార్యాలయం సెక్రటేరియట్ ఎదురుగా వుండేది. కేవలం ఒక గదిలో ఉన్న ఆఫీసులోనే పనిచేశాము. టెలీ ప్రింటర్ ద్వారా వార్తలను పంపేవాళ్ళము. ఏదైనా వివరణ కావాలంటే ఫోను వాడేవాళ్ళం. నార్ల వెంకటేశ్వరరావు సంపాదకీయాలు రాసి ఇస్తే, ఉదయవర్లు వాటిని విజయవాడ టెలి ప్రింటరు ద్వారా పంపేవారు. నార్లగారి చేతి రాత ఆయనొక్కడే అర్థం చేసుకునేవాడు.

`ఆంధ్రజ్యోతి`లో నేను సీరియల్ గా కొన్ని వ్యాసాలు రాశాను. బ్యూరోలో చేరకముందు రాసిన ఆ వ్యాసాలను సంపాదకీయ పేజీలో ప్రముఖంగా ప్రచురించారు. "మార్క్సుకు గ్రహణం పట్టించిన కమ్యూనిస్టులు" అనేది శీర్షిక ఇందులో ఆరు వ్యాసాలు వచ్చాయి. అవి సిద్ధాంతపరంగానూ, ఆచరణ పరంగానూ విమర్శనాత్మకమైనటువంటి వ్యాసాలు. వాటిని ప్రచురించడానికి విజయవాడలో రెసిడెంట్ ఎడిటర్ గా ఉన్న నండూరి రామమోహనరావు తటపటాయించారు. అయితే నార్ల వాటిని ప్రచురించమని, ఆ వ్యాసాలను తాను చదివానని చర్చ జరిగితే ఆహ్వానిద్దామని చెప్పారు. ప్రచురణ అయినతరువాత పాఠకులలో కొంత సంచలనం కలిగింది. రవిబాబు వంటివారు, సమాధానం చెప్పటానికి ప్రయత్నించారు. నండూరి రామమోహనరావు ఆ వ్యాసాలను విజయవాడలో ఉంటున్న సుప్రసిద్ధ మార్క్సిస్టు నాయకుడు మాకినేని బసవపున్నయ్యకి పంపి, వ్యాఖ్యానించమని కోరారు. ఆయన అలాంటిదేమీ చేయకుండా మాటలలో "ఇవన్నీ కొత్తవి కాదు, ఇంతకు ముందు తెలిసినవే!" అన్నారట. ఆయన ఉత్తరోత్తర కొన్నేళ్ళ తరువాత, నేను ఆంధ్రజ్యోతిలో ఉద్యోగం మానేసిన తరువాత, డి.శేషగిరిరావు ఇంట్లో అల్పాహార విందులో కలిశాను. అదే నా తొలి పరిచయం. ఇప్పుడెందుకు రాసావు బాబూ ఆ వ్యాసాలు అని నన్నడిగారు. లోగడే ఈ సంగతులు మాకు తెలుసు కదా అన్నారు. నా పక్కనే ఉన్న మిసిమి సంపాదకులు ఆలపాటి రవీంద్రనాథ్ "తెలిస్తే వాటిని గురించి మీరెందుకు రాయలేదు?" అని అడిగారు. ఆ విషయం అంతటితో ఆగిపోయింది.

ఆంధ్రజ్యోతిలో నేను ఉద్యోగం చేస్తున్న రోజులలో దైనందిన రిపోర్టింగ్ విషయం అలా ఉంచితే, సుప్రసిద్ధ సైంటిస్టు ఎలవర్తి నాయుడమ్మతో ఇంటర్వ్యూ చేసి ప్రచురించి అంశం తృప్తికరమైనది. ఆయన తరచు మదరాసు నుండి హైదరాబాదు వచ్చి రాజభవన్ లో బస చేసేవారు. నేను అక్కడే ఇంటర్వ్యూ చేసాను. ఆయన విషయ విశదీకరణలో సుప్రసిద్ధులు.

తేదీ సరిగా గుర్తులేదు కానీ హైదరాబాద్ పబ్లిక్ గార్డెన్స్ లో జరిగిన ఒక సమావేశంలో మదర్ తెరీసా పాల్గొన్నది. నేను ఆమెను ఇంటర్వ్యూ చేశాను. ఎలాంటి ప్రశ్నలడిగినా అంతా దేవుడి దయ అని చెప్పింది. చాలా అసంతృప్తికరంగా నాకు అనిపించింది. నిశితంగా ప్రశ్నించినా ఆమె నుండి విశ్లేషణాత్మక వివరణ ఏదీ వచ్చేది కాదు.

ఖమ్మం జిల్లాలో కొండజాతుల ప్రజల జీవన రీతుల గురించి, వారి మధ్య పర్యటించి తెలుసుకున్నాం. ప్రభుత్వం చెప్పేవాటికి అక్కడ జరిగేవాటికి తేడా ఉన్నది. అప్పట్లో బాబు అనే ఒక ఐ.ఎ.ఎస్ అధికారి కొండజాతుల సంక్షేమానికి ఇన్ ఛార్జిగా వుండేవాడు. నేను రాసి విషయాలపట్ల ఆయన అభ్యంతరం తెలుపుతూ ముఖ్యమంత్రి వెంగళరావుకు ఫిర్యాదు చేశాడు. చేతనైతే ఆధారాలతో సమాధానం చెప్పండని

ముఖ్యమంత్రి అనడంతో అధికారులు ఊరుకున్నారు. `ఆంధ్రజ్యోతి`లో పనిచేస్తున్నంతకాలం, నార్ల వెంకటేశ్వరరావు ఎడిటర్ గా ఉన్నంతకాలం నాకు యాజమాన్యం నుండి ఎలాంటి సిఫారసులు వత్తిడులు వచ్చేవి కావు. అనేక కారణాంతరాలతో నార్ల వెంకటేశ్వరరావు `ఆంధ్రజ్యోతి` నుండి తప్పుకోగా నేను కూడా రాజీనామా చేశాను. ఆంధ్రజ్యోతిలో వుండగా శాసన సభ, హైకోర్టు పరిచయాలు బాగా వుండేవి. అదొక వినూత్న అనుభవం.

నార్ల వెంకటేశ్వరరావుకు `ఆంధ్రజ్యోతి` యాజమాన్యానికి అభిప్రాయ భేదాలు తీవ్రస్థాయికి వచ్చి చివరకు ఎడిటర్ కోరిన విషయాలు పత్రికలో ప్రచురించటానికి నిరాకరించే స్థాయికి చేరుకున్నాయి. అంతటితో నార్ల రాజీనామా చేయగా సమస్య సమసిపోయింది. నేను నార్ల పక్షం వహించటం వలన ఆయనతో సన్నిహితంగా మెలిగాను. నార్ల ఇంటికి తరచు వెడుతూ కొందరు మానవవాద నాయకులను ఆయనకు పరిచయం చేశాను. అందులో ప్రేమనాథ్ బజాజ్, ఎ.బి.షా మొదలగువారున్నారు. నార్ల ఇంట్లో నాకు పరిచయమైనవారిలో ఎమ్. చలపతిరావు (`నేషనల్ హెరాల్డ్` ఎడిటర్), గూటాల కృష్ణమూర్తి (లండన్) ఉన్నారు. నార్ల ఇల్లే ఒక లైబ్రరీగా ఉండేది. ఆయనతోపాటు కొన్ని ఆదివారాలు నేను కూడా హైదరాబాద్ అబిడ్స్ లో పాత పుస్తకాలు వెతికిన సందర్భాలున్నాయి. తన దగ్గరున్న పుస్తకాలలో అదనపు ప్రతులున్నవి నాకు బహూకరిస్తుండేవారు.

ఒకనాడు నార్ల ఇంటికి వెళ్లేసరికి అప్పుడే వచ్చిన కొత్త పుస్తకాన్ని నా చేతిలో పెట్టారు. అట్ట తిప్పి చూస్తే “ప్రియమిత్రుడు ఇన్నయ్యకు అంకితం” అని ఉన్నది. `నరకంలో హరిశ్చంద్ర` అనే తన చివరి నాటకాన్ని అలా నాకు అంకితం ఇవ్వడం ఎంతో ఆనందాన్నిచ్చింది. మేమిద్దరం సన్నిహితంగా అనేక మానవవాద సభలకు అధ్యయన తరగతులకు వెళ్ళాము. నార్ల ఆంధ్రజ్యోతి నుండి రాజీనామా చేసిన తరవాత కొద్ది సందర్భాలలో ఆంధ్రప్రభకు, ఈనాడుకు వ్యాసాలు రాశారు. అన్నిటికంటే పేర్కొనదగిన అంశమేమంటే ఆయన చిరకాలంగా పరిశోధన చేస్తూ వచ్చిన భగవద్గీత రచన, ఉపనిషత్తులపై పెద్ద వ్యాసం పూర్తి చేశారు. కుల వ్యవస్థపై ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఉపన్యాసాలు చేశారు. పొత్తూరి వెంకటేశ్వరరావు కోరికపై ఆయనను నార్లకు పరిచయం చేశాను. ఆవిషయం సంతోషంతో ఎప్పుడూ పొత్తూరి చెబుతుండేవాడు. ఆలపాటి రవీంద్రనాథ్ ప్రెస్ లో కొన్ని సందర్భాలలో కూర్చుని మాట్లాడుకోవటం ఒక అనుభవం. తాను పూర్తిచేసిన నిశిత పరిశీలన రచన – గీతను గురించిన సత్యాసత్యాలు అచ్చు కాకుండానే నార్ల చనిపోయారు. ఆ తరువాత నేను దానిని సైంటిఫిక్ సర్వీసెస్ వారితో అచ్చు వేయించాను. కానీ ప్రూఫ్ రీడింగ్ సరిగా లేనందువలన దోషాలు దొర్లాయి. నార్ల కుమార్తె మీనాక్షి ఆ పుస్తకానికి ఖర్చులు ఇచ్చారు. తరవాత నేను అమెరికాలో పాల్ కర్జ్ తో మాట్లాడి, ప్రమిథియస్ ప్రచురణల ద్వారా వెలికి తెచ్చాము. దానిని పాఠకులు బాగా స్వీకరించారు. ఘాటైన విమర్శతో కూడిన ఆ పుస్తకం మార్కెట్లో నిలబడింది. నార్ల పేరిట ఒక బ్లాగు ఏర్పరచి ఆయన రచనలు, ఫోటోలు పెట్టాము. See: The Truth about Gita with Introduction by Innaiah N

`ఆంధ్రజ్యోతి` హైదరాబాదు ఎడిషన్ వచ్చిన తరువాత కొన్నాళ్ళు సాగి ఆగిపోయింది. ఆ తరువాత కొన్నేళ్ళకు మళ్ళీ ప్రారంభం కాగా వి. రాధాకృష్ణ యాజమాన్యం వహించారు. ఆయన నేనూ `ఆంధ్రజ్యోతి`లో 1975 ప్రాంతంలో మిత్రులం. ఉత్తరోత్తర

రాధాకృష్ణ బిజినెస్ లోకి వెళ్ళి తిరిగి జర్నలిజం వైపు వచ్చారు. `ఆంధ్రజ్యోతి`కి ఎడిటర్ గా కొన్నాళ్ళు కొండముది రామచంద్రమూర్తి ఉన్నారు. మళ్ళీ `ఆంధ్రజ్యోతి`లో చెదురుమదురుగా వ్యాసాలు రాశాను. ఒక సందర్భంలో మదర్ తెరీసా పై పరిశోధనాత్మక వ్యాసం రాయగా, అది ప్రచురింపజాలమని ఎడిటర్ గా మూర్తిగారు చెప్పారు. ఆయన తరువాత వేరే పత్రికలకు వెళ్ళిపోయారు. కిళాంబి శ్రీనివాస్ ఎడిటర్ గా వచ్చారు. ఆయన హయాంలో నేనాట్టే రాయలేదు.

రెండు పర్యాయాలు రాజ్యసభ సభ్యుడుగా ఉన్న నార్ల వెంకటేశ్వరరావు 1975లో ఇందిరాగాంధీ ప్రధానిగా దేశంలో అత్యవసర పరిస్థితి ప్రకటించి నియంతృత్వ ధోరణులు ప్రదర్శించింది. అందుకు నిరసనగా సంపాదకీయం రాయకుండా ఖాళీగా వదిలేసి తన నిరసనను తెలియపరిచిన ఏకైక తెలుగు సంపాదకుడు నార్ల వెంకటేశ్వరరావు. యాజమాన్యం ఆమె పక్షాన సమర్ధిస్తుండగా నార్ల అమెరికా వెళ్ళి కొన్నాళ్ళు పత్రికకు దూరంగా ఉన్నారు. ఆ తరువాత ఎమర్జెన్సీ ఎత్తివేయగా నియంతృత్వ ధోరణులను వ్యతిరేకిస్తూ రాశారూ, ప్రసంగించారు. సంపాదకీయాలలో పుస్తక సమీక్షను చేసి ఒక వినూత్న ధోరణి కూడా చూపెట్టారు. సంపాదక సీరియల్స్ రాసి సంస్కృతి మీద సాహిత్య సృష్టి చేశారు. కొన్ని సందర్భాలలో నార్ల సంపాదకీయాలు ఆద్యంతాలు కంఠస్థం చేసినవారు కూడా లేకపోలేదు. ఆ విధంగా తెలుగు జర్నలిజంలో నార్ల తన ముద్రలు వేశారు. ఆయన చేసిన పరిశోధనలు విస్తృత పాఠకులకు చేరాలనే దృష్టితో ఇంగ్లీషులో కొన్ని గ్రంథాలు ప్రచురించారు. కలకత్తాలోని మినర్వా అసోసియేట్స్ యజమాని సుశీల్ ముఖర్జీ ఆయన రచనలు కొన్ని ప్రచురించారు. కొందరు సుప్రసిద్ధ మానవవాద ప్రముఖులకు నార్ల తన పుస్తకాలను అంకితం చేశారు. ఆయన ఆకర్షణీయమైన ప్రసంగీకుడు కాదు. రచనలోనే ఆయన పదును కనిపించేది. ఆంధ్ర ప్రభ రోజులలో ఎమ్.ఎన్. రాయ్ ని వ్యతిరేకించినా `ఆంధ్రజ్యోతి`నాటికి పరిణమించి మానవవాదిగా మారారు. ఆ దశలోనే నేను ఆయనకు చేరువయ్యాను. కళలు, బౌద్ధం ఆయన ప్రత్యేకంగా అధ్యయనం చేశారు, రాశారు. అలాంటి నార్లతో సన్నిహితంగా ఉండగలగడం నాకెంతో మేలు చేకూరింది. ఎన్.టి.రామారావు ముఖ్యమంత్రిగా ఉండగా రాష్ట్ర ప్రభుత్వ సాంస్కృతిక వ్యవహారాల సలహాదారుగా ఉన్నారు. కొన్ని అకాడమీలు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ మందిమాగధులకు స్తోత్రపాఠకులుగా తయారయిన సందర్భంలో రద్దు చేయించింది కూడా నార్లగారే. తెలుగు భాషాభివృద్ధికి అమూల్యమైన సూచనలు చేసిన జర్నలిస్టుగా నార్ల పేరు నిలుస్తుంది.

రాను రాను నార్ల వెంకటేశ్వరరావు అని పూర్తిపేరు వాడకుండా వి. ఆర్. నార్ల అనడం మొదలెట్టారు. ఆయనతో సన్నిహితుణ్ణి గావడం, కుటుంబ మిత్రులు గావడం కారణంగా అనేక విషయాలు పాతవి కొత్తవి అడిగి తెలుసుకునేవాళ్ళు. మదరాసు రోజుల నుండి ఎన్నో తెలియని విషయాలు అరమరికలు లేకుండా చెప్పేవారు. సులోచనగారు కాఫీలు, టిఫిన్లు అందిస్తుంటే ఆరగిస్తూ గంటలతరబడి ఆయనతో గడిపిన అనుభూతులు విశేషమైనవి. నార్ల జర్నలిజంతోపాటు అనేక విషయాలలో పరిశోధనలు చేసి, ప్రచురించారు. వీరేశలింగం, వేమన, గురజాడ మొదలైన వారిపై లోతుపాతులతో చేసిన కృషి ఇంగ్లీషులోనూ తెలుగులోనూ వెలువడ్డాయి. గురజాడ విషయంలో కమ్యూనిస్టులతో తీవ్రంగానే ఢీకొన్నారు. అవసరాల సూర్యారావు కృషి చేసి, గురజాడ డైరీలు అన్వేషించి, వాటిని పరిష్కరించి, విశాలాంధ్రద్వారా ప్రచురింపచేశారు. అందులో విపరీతమైన దోషాలు దొర్లినందువల్ల నార్ల అభ్యంతర పెట్టారు. సూర్యారావుకు ఇంగ్లీషు అంతగా రాదు. గురజాడ ఇంగ్లీషు డైరీలను కాపీ చెయ్యడంలోనూ అవగాహన చేసుకోవడంలోనూ పెద్ద లోపాలు బయటపడ్డాయి. కమ్యూనిస్టులు సూర్యారావుని

వెనకేసుకుని వస్తూ తొలిసారి కష్టపడి కృషి చేశారు గనుక దోషాలను అంతగా పట్టించుకోకుండా ఆయన దీక్షను అభినందించాలన్నారు. నార్ల అంగీకరించకుండా దోషాలను భవిష్యత్తు తరంవారు ఎలా గమనిస్తారు... ఎవరు సరిచేస్తారు... అంటూ తెలిసినంతవరకూ సమకాలీనంగా వాటిని చక్కదిద్దాలన్నారు. చలసాని ప్రసాదరావు (ఈనాడు) కమ్యూనిస్టుగా సూర్యారావుని వెనకేసుకుని వచ్చారు. పురాణం సుబ్రహ్మణ్యశర్మ తొలుత నార్లను సమర్థించి, కారణాంతరాలతో సూర్యారావును వెనకేసుకువచ్చి నార్ల తప్పుచేశాడన్నారు. అప్పట్లో పురాణం ఆంధ్రజ్యోతిలో పనిచేస్తుండేవాడు. ఒకనాడు నేను నార్ల ఇంటికి వెళ్లేసరికి ఆయన కాళ్ళవద్ద కూర్చుని క్షమించమంటూ పురాణం వేడుకుంటున్నాడు. ఆ ఘట్టంలో వెళ్లిన నాకు నార్ల కథంతా చెప్పి అప్పటికి పురాణాన్ని క్షమిస్తున్నానని ఉద్యోగం మర్యాదగా చేసుకోమని పంపించేశారు.

ఇలాంటిదే తిరుమల రామచంద్ర విషయంలోనూ జరిగింది. నార్ల వద్ద పనిచేస్తున్న రోజులలో, వేటూరి ప్రభాకర శాస్త్రిగారి సిఫారసుపై ఉద్యోగంలో చేరిన రామచంద్ర కొన్ని తప్పులు చేయగా ఉద్యోగానికి ఉద్వాసన చెప్పారు. ప్రభాకర శాస్త్రిగారు నార్ల చేతులు పట్టుకుని ఒక్కసారి రామచంద్రను క్షమించమని కుటుంబ పోషణకు ఉద్యోగం అవసరమని కోరారు. ఆయనపై గౌరవంతో ఉద్యోగం కొనసాగించినా రామచంద్ర మాట నిలబెట్టుకోకుండా మళ్ళీ తప్పు చేయగా ఉద్యోగంలోంచి తొలగించవలసి వచ్చిందని నార్ల చెప్పారు.

జి.వి.కృష్ణారావు కళాపూర్ణోదయంపై సిద్ధాంత వ్యాసాన్ని మదరాసు విశ్వవిద్యాలయానికి పిహెచ్.డి. నిమిత్తం సమర్పించినప్పుడు ఆయన కేవలం బి.ఎ. డిగ్రీతోనే ఉన్నారు. ప్రత్యేక అనుమతిని యూనివర్సిటీ ఇచ్చింది. ఆయన భాషలో దోషాలున్నాయని ముగ్గురు పరిశీలనా పండితులు రాశారు. వారు రాసిన వాటిల్లో భాషా దోషాలు చూపి, వీరేనా కృష్ణారావు భాషను తప్పుపట్టేది అని నార్ల పై వారికి తెలియజేశారు. ఆ విషయం తెలిసి గుట్టు రట్టు కాకముందే డిగ్రీ ఇవ్వక తప్పలేదు. ఇలాంటివన్నీ నేను అడుగుతుంటే ఆయన చెపుతుండేవాడు. 1980 ప్రాంతాలలో భారత సామాజిక శాస్త్రాల పరిశోధనా కేంద్రం ఒక పథకాన్ని ప్రవేశపెట్టి సుప్రసిద్ధ వ్యక్తుల మాటలను రికార్డు చెయ్యాలని ఓరల్ హిస్టరీ విధానాన్ని అమలుపరిచారు. ఆ స్కీము కింద నార్లను నేను, పోలు సత్యనారాయణ, కె.బి.సత్యనారాయణ ఒక గంటసేపు ఇంటర్వ్యూ చేశాము. ఈ లింకులో నార్లతో ఇంటర్వ్యూ వినవచ్చు. ఆవిధంగా వివిధ కోణాలలో నార్ల విషయాలు ప్రపంచానికి తెలియపరచగలిగాము.

http://narlavr.blogspot.com/ watch Narla V R blog

విజయవాడ నుండి పత్రిక ప్రధాన విషయాలన్నీ దైనందికంగా నండూరి రామమోహనరావు చూసేవాడు. కొన్నిసార్లు నార్లకు వీలుకానప్పుడు సంపాదకీయాలని నండూరి రాసేవారు. ఆశ్చర్యమేమంటే అది నార్లే రాస్తున్నాడని పాఠకులనుకునేవారు. అంత బాగా నార్ల వరవడి నండూరి పట్టుకున్నారు. కొత్త శీర్షికలు ప్రారంభించి వ్యవసాయ రంగానికి ప్రాధాన్యత ఇచ్చి చలం (గుడిపాటి వెంకటచలం కాదు) తో అనేక శీర్షికలు రాయించారు. బ్యూరో చీఫ్ గా నేను కొన్ని కొత్త శీర్షికలు రాశాను. బ్యూరో ప్రతిష్ఠ బాగా నిలబడింది. నార్ల సలహా సంప్రదింపులు అందుబాటులో వుండేవి. హైదరాబాదు నుండి వార్తలన్నీ టెలీ ప్రింటరు మీద ఇంగ్లీషులో పంపిస్తే (తెలుగుని ఇంగ్లీషులో) అక్కడ రాసుకునేవారు. అందువలన అనువాదం చేసే పని వుండేది కాదు. నేను పంపిన వార్తలకి, వ్యాఖ్యలకి సాధారణంగా అభ్యంతరాలుండేవి

కావు. ఒకసారి మాత్రం గౌతు లచ్చన్నపై చేసిన రాజకీయ వ్యాఖ్యలకు ఆయన, ఆయన శిష్యులు నందూరి రామ్మోహనరావుకు ఫిర్యాదు చేశారు. ఆయన నాకు ఫోన్ చేయగా వివరాలు చెప్తే సద్దుకు పోయారు. అలాంటివి తప్ప ప్రధాన సమస్యలేమీ వుండేవి కావు. హైదరాబాదులో బ్యూరో సిబ్బందికి హైదరాబాదులోనే అమ్ముడు పోయిన పత్రిక ఆధారంగా ప్రతి నెలా డబ్బు చెల్లించేవారు. ఇది చాలా పాత పద్ధతైనా కొన్నేళ్లలాగే సాగింది. బాబూరావు అని ఒక ఏజంటు ఉండేవాడు. ఆయన ప్రతి నెలా డబ్బు వసూలయిన తరవాత సెక్రటేరియట్ కి ఎదురుగా ఉన్న బ్యూరో ఆఫీసుకు వచ్చి రూపాయలలో డబ్బిచ్చేవాడు. అది ఒక పాత పద్ధతి సెక్రటేరియట్ కు ఎదురుగా బ్యూరో ఆఫీసు వుండటం వలన అటు రాజకీయ వాదులు, ఇటు వివిధ పత్రికల జర్నలిస్టులు వచ్చేవారు. నేను బ్యూరో ఛీఫ్ గావుండగా అలా వచ్చిన వారి పేర్లు చాలా వున్నప్పటికీ నాదెండ్ల భాస్కరరావు, బండారు రత్న సభాపతి, గౌతు లచ్చన్న ఇత్యాదులెందరో తమ స్టేట్ మెంట్లు పట్టుకుని వచ్చేవారు. అదొక పరిచయానుభవం.

1980 నాటికి ఆంధ్రజ్యోతి యాజమాన్యానికి, సంపాదకులు నార్ల వెంకటేశ్వరరావుకు వివిధ అంశాలపై తీవ్ర అభిప్రాయ బేధాలు వచ్చాయి. నార్ల అప్పటికే హ్యూమనిస్టుగా నిర్ణయించారు. ఇందిరా గాంధీ ఎమర్జెన్సీ పెట్టినప్పుడు రాజీ పడకుండా సంపాదకీయం రాయకుండా మానేసిన ఘనత నార్లదే. మరికొన్ని విషయాలలో కూడా ఇలాంటి అభిప్రాయ బేధాలు తీవ్రతరం కాగా నార్ల రాజీనామా ఇచ్చారు. నన్ను నార్ల అనుచరుడుగా చూసినందున విజయవాడకు బదిలీ చేశారు. నేను కూడా రాజీపడకుండా నార్ల పక్షం నుంచి ఆంధ్రజ్యోతికి రాజీనామా చేశాను.

(మరో తెలుగు పత్రిక గురించి వచ్చే సంచికలో)

COMMENTS

ఆంధ్రజ్యోతి

# భారతీయ ప్రజాస్వామ్యం వేస్తున్న వెర్రితలలు

శ్రీ ఎన్. ఇన్నయ్య

ఒక్క 20 సంవత్సరాలపాటు ఎవరైనా నియంత వచ్చి, దేశాన్ని బాగుచేసి, నేడున్న అవినీతి, లంచగొండితనం, దోపిడీ విధానం రూపుమాపితే బాగుండును అని చాలామంది చదువుకున్నవారు సైతం తరచు తమ అభిప్రాయంగా వ్యక్తపరచడం వింటున్నాము. అలాంటివారి దేశభక్తిని శంకించనవసరం లేదు. కాని, నేటి వ్యవస్థలోని కల్మషాన్ని చూడలేక, ప్రత్యామ్నాయం తోచక అనేమాటలే ఇవి. ఇలా నియంతృత్వం కోరుకునేవారి దృష్టిలో నియంత చాలా మంచివాడని, సంఘ శ్రేయస్సే అత్యంతంగా పెట్టుకుని పని చేస్తాడని భావన కద్దు. తాము ఊహించిన సమాజాన్ని నియంత తెస్తాడని వీరి భ్రమ. కనుకనే, మార్గాంతరంగా నియంత పాలన కోరుకుంటున్నారు. స్వయంకృషి సంభవింపజేయడానికి, అలా చేసే ఎవరికో తాకట్టు పెట్టడానికి తమ భవిష్యత్తు మరెవరో చూపిపెట్టాలనడానికి లక్షణాలే నియంతపాలన కోరడమంటే.

ప్రపంచంలోని నియంతలందరు ప్రజాక్షేమమే తమ ఉద్దేశ్యంగా చాటుతారు. హిట్లర్ నుంచి చౌసెస్కు వరకు అందరు మోతాదు తేడాతో ప్రజా సంక్షేమం కోసం పుట్టామన్నవారే. పోల్చిచూసుకుంటే ప్రజాస్వామ్య దేశాలకన్నా నియంతృత్వ దేశాలేమైనా మెరుగావున్నాయా? లేవనేది చరిత్ర చూపుతున్న సత్యం. ఎందుకని? బహిరంగంగా పెంపొందించడం, సృజనాత్మక శక్తి వెల్లడించటం, స్వేచ్ఛగా కృషి చేయడం నియంతృత్వంలో వీలేదు. నిర్బంధంగా చేసే పనిలో పెంపుదల వుండడానికి వీలేదు. "ఇది నాది" అనుకున్నప్పుడు వ్యక్తిచేసే కృషికి, పరాయిదైనప్పుడు చేసేపనికి చాలా తేడా వుంటుంది. అందువలనే నియంతృత్వం

ప్రధానంగా వస్తున్న సంప్రదాయం. అందులో నుంచి బయట పడకపూర్వమే అత్యుత్తమమైన ప్రజాస్వామ్య సమాజాన్ని స్వీకరించాం. అది పరిపక్వత తబ్బిబ్బు అయిపోతున్నాం. అవకాశంవున్నా రాజకీయ వ్యవస్థలో అధిక సంఖ్యాకులు పాల్గొనడం లేదు. ఓటు తాకట్టు, అలాగున తాకట్టు పెడుతున్నాం. మనకోసం ఏ పార్టీయో ఆలోచించాలి. పైవారెవరో మన మంచి ఏమిటో తెలుసుకొని సహాయం చేయాలి అనే ధోరణికి అలవాటు పడ్డాం.

ఉదాహరణకు చూడండి: మంత్రిగారికి సన్మానం చేస్తాం. దండలువేస్తాం. విజ్ఞప్తులు చేస్తాం. మంత్రులు వస్తుంటే రోడ్లు బాగుచేస్తారు. బంగాళా మరమ్మత్తు చేస్తారు. అలంకరణలు చేస్తారు. అంతేగాని తమ కోర్కెలను గట్టిగా మంత్రికిచెప్పి, ప్రజా సార్వభౌమత్వాన్ని రాజ్యాంగరీత్యా గుర్తింపజేసిన సంఘటన ఇంకా చూడవలసివుంది.

చదువుకుంటేగాని వయోజన ఓటింగు ప్రయోజనం వుండదనే అభిప్రాయం కూడా మనలో లేకపోలేదు. ప్రజా సమస్యలు స్థానికంగా పరిష్కరించుకోడానికి ముఖ్యంగా కావలసింది లోకజ్ఞానం. అది అధిక సంఖ్యాకుల్లో వున్నది కాగా, వినియోగించడమే జరగడం లేదు. లోకజ్ఞానానికి చదువు తోడ్పడవచ్చునేమోగాని, చదువే లోకజ్ఞానం తెచ్చిపెడుతుందనటం సరికాదు. ప్రజలలో చైతన్యం లోపించినందువలనే నేడు అరాచకత్వం ప్రబలుతున్నది.

ఇది చిలికి చిలికి నియంతృత్వానికి దారితీసే ప్రమాదం వున్నది. తెలిసో తెలియకో నియంతను ఆహ్వానించే వారు తమ స్వేచ్ఛ విషయం విస్మరిస్తున్నారు. స్వేచ్ఛ విషయం ఎప్పుడు తెలుస్తుందంటే, ఒక వ్యక్తి తాను చేయగలిగిన వ్యవసాయాన్నో, కళనో, పరిశోధననో, అధ్యాపకత్వాన్నో, వృత్తినో చేసుకోడానికి వీలేనప్పుడు మాత్రమే. ఇతరుల స్వేచ్ఛ హరించి పోతుంటే చూస్తూ వూరుకునేవారు తమ స్వేచ్ఛ పోయినప్పుడు ఆక్రందించినా ప్రయోజనం శూన్యం. స్వేచ్ఛను పవిత్రంగా భావించి కాపాడుకుంటేనే ప్రగతి సాధ్యం. జైల్లో పెట్టి పంచభక్ష్యపరమాన్నం పెట్టినా [illegible]. కళాకారుడు, శాస్త్రజ్ఞుడు ఇష్టపడడు. తనశక్తి, ప్రతిభా వ్యుత్పన్నతకు అవకాశం లేనప్పుడు ఇంకేమున్నా లేనట్టే.

సమస్యలేవైనా సరే చర్చల ద్వారా, శాసన సభల ద్వారా పరిష్కరించుకోడం ప్రజాస్వామ్యం. హింసద్వారా తామనుచెప్పిందే సరైనదనే ధోరణిలో భిన్నాభిప్రాయాలను [illegible] సాగే ధోరణే నియంతృత్వానికి సోపానం. మన సమాజం త్వరగా అరాచకత్వానికి, నియంతృత్వానికి పయనిస్తున్నది. రాజకీయపక్షాలు ఉద్వేగంగా ఇందుకు వత్తాసు నిస్తున్నాయి. ఇది త్వరగా ఆపకపోతే తిరిగి ఆటవిక జీవితం గడపడం తథ్యం. అందులోను సంప్రదాయ బద్ధమైన సమాజంలో నియంతృత్వం వస్తే తిరోగమనమే గతి.

# విలియం ఫాక్నర్

## నవలా ప్రపంచంలో ఆయన స్థానం

ఆనాడు జూలై 6. అరవై నాలుగేండ్ల వయసుగల విలియం ఫాక్నర్ మరణించాడు ఆనాడు. ఆయనంటే-ఏ కొదిగా

ఆయనకు విస్పష్టమైన భావాల పరాకరికి లేకపోవడం—ఈ విషయాలపై ఆయన రచనలు సమస్త సాహిత్యానికి అనువర్తి